# బాప్తిస్మము

# Baptism




రెవ. డేవిడ్ కీని

Rev. David Koenig

# బాప్తిస్మము (రెవ. డేవిడ్ కీని)

**BAPTISM (Rev. David Koenig)**

**కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులుగా చేయుడి, తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మము ఇచ్చుచు నేను మీకు ఏఏ సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నింటిని గైకొనవలెనని వారికి బోధించుడి.** (Mat 28:18-20 **మత్తయి**)

**అందరు పాపము చేసియున్నారు కనుక అందరకు బాప్తిస్మము అవసరమైయున్నది.**

చాలా యుగములనుండి క్రీస్తు విరోధి ఐరోపా క్రైస్తవ ప్రపంచమును మోసము చేయుచున్నాడు. పోపు వ్యవస్థ లేఖనముల స్థానమును మనిషియొక్క బోధనలతో భర్తీ చేసినది. దేవునియొక్క నిజవాక్యమును తిరిగి ప్రజల యొద్దకు చేర్చుటకు దేవుడు సంస్కరణ కర్తలను ఏర్పరచెను. వీరు లేఖనములను పరిశీలనచేయగా దేవుడు వారికి సత్యమును బయలుపరచెను. పోపు వ్యవస్థ ఏడు సంస్కారములను (Seven Sacraments)ఉన్నవని బోధించెను. కొంతమంది ప్రొటెస్టంట్లు ఈ ఏడు సంస్కారములను తిరస్కరించిరి. వారు దేవుని లేఖనములు సెలవిచ్చినదేమిటో తెలుసుకోలేకపోయిరి.

లూథరన్ సంస్కర్తలు దేవుని వాక్యమును జాగ్రత్తగా పరిశోధించి రెండు సంస్కారములను స్పష్టముగా చూచిరి. పాపక్షమాపణ కొరకుగాను, దేవుని వాక్యమును వాడుకొనుచు క్రీస్తు స్థాపించిన సంస్కారములు ఉన్నవి. లూథరన్ సంస్కర్తలు చేసిన పని ఏమనగా ఏవిధముగా అయితే పోపు వ్యవస్థ దేవుని వాక్యమునకు కొన్ని చేర్చి అలా చేయకపోవడం ఆవిధముగా కాకుండ దేవుని వాక్యమునుండి కొన్ని సంగతులు తీసివేయుటగాని, లేఖనములకంటే మానవ బుద్ధి వివేచనాలకు ప్రాధ్యానత ఇచ్చుటగాని లూథరన్ సంస్కర్తలు చేయలేదు. రెండు సంస్కారములలో బాప్తిస్మము ఒక్కటి.

## బాప్తిస్మము BAPTISM

### బాప్తిస్మము ఏమి చేయును? *(What does Baptism do?)*

మత్తయి 28వ అధ్యాయములో సమస్త జనులను శిష్యులనుగా చేయుమని యేసు చెప్పెను. బాప్తిస్మము ఇచ్చుట బోధించటద్వారా శిష్యులనుగా చేయగలమని అర్ధమగుచున్నది. పెద్దలకు పిల్లలకు మనము బాప్తిస్మము ఇచ్చుదమని బోధిస్తాము. పెద్దలనైనా చిన్నలనైనా శిష్యులునుగా చేయునది సర్వశక్తిమంతమైన దేవుని వాక్యము. ఒక శిశువునకు బాప్తిస్మము ఇచ్చునప్పుడు, తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి అనే వాక్యమును ఉచ్చరించుట వలన ఆ శిశువు హృదయములో పరిశుద్ధాత్ముడు విశ్వాసమును కలిగించును. ఆయన నామములోనికి బాప్తిస్మము ఇచ్చుట దేవుని కుటుంబములోనికి ప్రవేశము కలిగించును. పెద్దలకైతే బోధించిన తరువాత బాప్తిస్మము ఇస్తాము. సర్వశక్తివంతమైన సువార్తయొక్క వాక్యమే పెద్దల హృదయాలలోనైనా పిల్లల హృదయాలలోనైనా విశ్వాసమును కలిగించును. క్రీస్తునందు విశ్వాసము ఉన్నదని ఒక పురుషుడు / స్త్రీ ఒప్పుకొనునప్పుడు బాప్తిస్మము ఇవ్వవలెను. ఈ కార్యము విశ్వాసమును బలపరచును. బాప్తిస్మము అనునది బలిపీఠము యొక్క ఆచారమువలె వాక్యమందలి సువార్తవలె పని చేయును. బాషను అర్ధం చేసుకొగలరు కాబట్టి స్త్రీలకైన పురుషులకైనా మొదట బోధించి ఆ తరువాత బాప్తిస్మము ఇచ్చెదము.

తమ నాలుకతో ఒప్పుకొనుటకు శిశువుకు బాష అర్ధంకాదు కాబట్టి శిశువులకు మొదట బాప్తిస్మము ఇచ్చి తరువాత బోధింతుము. దేవుని వాక్యము విశ్వాసమును కలిగించుటకు శక్తిగలది అనే నమ్మకము గల తల్లితండ్రులు తమ శిశువులకు బాప్తిస్మము ఇప్పించెదరు. కాని ఆ బిడ్డ తరువాత కాలములో బాప్తిస్మము తిరస్కరించినట్లు చెప్పవచ్చును కాని, ప్రభువుయొక్క శిక్షణలోను బోధనలోను పిల్లలను పెంచుట తల్లితండ్రులయొక్క బాధ్యత. ఎఫెస్సీ 6:4.

## బాప్తిస్మము ఎవరికొరకు ఉద్దేశించబడినది?(For whom is Baptism intended?)

అపోస్తులుల బోధనలకు మన బోధనలు సారూప్యత కలిగి ఉంటాయి. కాబట్టి బాప్తిస్మము ఎవరికొరకు ఉద్దేశింపబడినది అనే విషయముకొరకు అపోస్తులుల బోధనలనే ఆశ్రయించవలెను. మత్తయి 28వ అధ్యాయములో "సమస్త జనులను" శిష్యులనుగా చేయమని చెప్పబడినది. కాబట్టి చిన్న పిల్లలను సమస్త జనులలో నుండి మినహాయించలేము. శిశువులకు బాప్తిస్మము ఇవ్వరాదు అనే పరిమితిని లేఖనములు ఎక్కడా విధించలేదు. పేతురు పెంతెకోస్తు దినమున తన వాగ్దానములో మీకును మీ పిల్లలకును అని చెప్పెను. ఆ దినమున దాదాపు 3000 ఆత్మలు బాప్తిస్మము పొందెను. ఫలానా వయసులో ఉన్నవారే ఈ 3000 మందిలో ఉన్నారని వ్రాయబడలేదు. జన్మపాపమునకు దేవునికి లెక్క చెప్పవలసిన విధి ప్రది ఒక్కరికి ఉన్నది.

మత్తయి 19:14లో పిల్లలను తన యొద్దకు రానిమ్మని, తన యొద్దకు రానివ్వకుండా అభ్యంతర పెట్టవద్దని యేసు చెప్పెను. ఆయన 'చిన్నపిల్లలు' అన్న పదమును వాడెను. ఇక్కడ ప్రభువు దేవుని రాజ్యము పిల్లల కొరకు కూడా అని చెప్పెను. ప్రభువు 'సమస్త జనులను' అనే పదమును వాడినప్పుడు వారిలో చిన్న పిల్లలను కూడా చేర్చి, వారు పాపులని, తిరిగి జన్మించాలని, దేవుని శక్తిచేత వారుకూడా విశ్వసించగలరని చెప్పాడని మనము నమ్ముచున్నాము.

కీర్తనలు 51:5 ప్రకారము 'నేను పాపములో పుట్టినవాడను పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెను' అని ఉన్నది. ఈ లేఖనము ప్రకారము గర్భమున ఉన్నప్పటినుండి శిశువు రక్షణ అవసరతలో ఉన్నాడని అర్థము వచ్చుచున్నది. వారు ఎలా రక్షించబడగలరు? దేవుడు మనకు బాప్తిస్మము మన రక్షణకొరకు ఇచ్చియున్నాడు. అపోస్తులుల కార్యముల 16:33లో పౌలు తన రెండవ మిషనరీ ప్రయాణములో

ఫిలిప్పీ పట్టణమందు చెరసాల నాయకునికి ఆయన ఇంటివారందరకు, అపోస్తులుల కార్యములు 16:15లో లూదియకు ఆమె ఇంటివారందరకు పౌలు బాప్తిస్మము ఇచ్చెనని చదువగలము. ఇంటివారందరు అన్నప్పుడు చిన్న పిల్లలు మినహాయింపబడిరని అనుకొనుటకు సాధ్యపడదు.

## బాప్తిస్మము యొక్క శక్తి ఎక్కడ ఉన్నది?(Wherein is the power of Baptism?)

లూథరు చిన్న ప్రశ్నోత్తరిలో "ఈ గొప్ప పనులను నీరు ఎలా చేయగలదు?" అనే విషయాలను మనము చిన్న పిల్లలకు బోధిస్తాము. ఈ గొప్ప పనులను చేయునది నీరుకాదుగాని నీటిలో మరియు నీటికి కలుపబడుచున్న దేవుని వాక్యము అన్న విశ్వాసము.

ఎందుకనగా దేవుని వాక్యములేని పక్షములో నీరు కేవలము నీరు మాత్రమేగాని బాప్తిస్మము కాజాలదు. కాని దేవుని వాక్యముతో కూడినదైతే అది బాప్తిస్మము కాగలదు. అనగా మహిమ గల జీవపు నీరు మరియు పరిశుద్ధాత్మయందు నూతన జన్మను ఇచ్చు స్నానము కాగలదు.

బాప్తిస్మమునుగూర్చి పౌలు తీతునకు ఉదహరిస్తూ, తీతు 3:5లో ఈవిధముగా వ్రాసెను. "మనము నీతిని అనుసరించి చేసిన విక్రయాల మూలమునకాక, తన విశేష కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుటద్వారాను మనలను రక్షించెను." లేఖనములో పౌలు బాప్తీస్మముయొక్క శక్తిని వివరించెను. మన ప్రభువు నికోదేముతో ఒకడు నీటిమూలముగాను ఆత్మమూలముగాను తిరిగి జన్మించవలెనని చెప్పెను. ప్రభువు చెప్పిన విషయం "తిరిగి జన్మించుటను" గూర్చిన దానిని పైలేఖనములో తీతుకు పౌలు వ్రాసెను.

పేతురు కూడా బాప్తిస్మముయొక్క శక్తిని గూర్చి వ్రాసెను. పేతురు 3:21లో "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్ములను రక్షించుచున్నది" అనగా శరీర మాలిన్యము తీసివేయుటకాదుగాని యేసు క్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మననసాక్షినిచ్చు ప్రత్యుత్తరమే.

బాప్తిస్మముయొక్క శక్తి, వాడబడిన దేవుని వాక్యములో కలదు. ఇది రక్షించు దేవుని శక్తి. ఇది బాహ్యమునకు కనబడదు. ఇది ఒక ఆచారమేకాదుగాని హృదయముపై జరుగు ఒక కార్యము, పరిశుద్ధాత్మ వలన కలుగు నూతనత్వమైయున్నది.

రోమా 6:4 "కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి ఏలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనుచున్నట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి."

## బాప్తిస్మము ఇచ్చు పద్ధతి ఏమి?*(What is method of Baptizing?)*

మత్తయి 28 అధ్యాయము ప్రకారము త్రియేక దేవుని నామమందు బాప్తిస్మము ఇవ్వబడవలెను. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుట అనగా త్రియేక దేవుని నామమందు శిశు బాప్తిస్మము విషయంలో ప్రొటెస్టంట్లలో ఏలాగైతే అంగీకారములేదో అలాగే బాప్తిస్మము ఇచ్చు పద్ధతిలో కూడా వారిలో అంగీకారములేదు. సమస్య ఏర్పడుటకు కారణం ఏమనగా కొందరు లేఖనముల యొక్క మంచి విద్యార్ధులు కాకపోవడమే. అందుకు బదులుగా వారు మానవ బుద్ధిని అనుసరించుటకు నిర్ణయించుకొనినారు.

నీటిని బాప్తిస్మములో ఏవిధముగా వాడవలెనో ప్రభువు చెప్పలేదు. అయితే బాప్తిస్మములో నీటిని వాడవలెనని మాత్రము ప్రభువు ఆజ్ఞాపించెను. సాధారణముగా క్రైస్తవులలో బాప్తిస్మము ఇచ్చు పద్ధతులు మూడు గలవు. 1. చిలకరించుట, 2. పోయుట (కుమ్మరించుట) మరియు 3. ముంచుట.

కొందరు నీటిలో ముంచబడితేనేగాని బాప్తిస్మముకాదని అందురు. క్రొత్తనిబంధనలో " బాప్తిస్మము" అనే పదం ఎలా వాడబడినదో తప్పుగా అర్ధం చేసికొనిరి. "బ్యాప్టో"అనే పదము వాడబడినట్లయితే దాని అర్ధం ముంచుట లేక మునుగుట అయ్యేది. కాని "బ్యాప్టిజో" అను పదము వాడబడినది. క్రొత్త నిబంధనలో వాడబడిన ఈ పదమునకు అర్ధము "కడుగుట" నీటిని "వాడుట." మార్కు 7:2-5, లూకా 11:8 మరియు హెబ్రీ 9:10లలో యూదులయొక్క పారంపర్యాచారములలో కడుగుటకు "బ్యాప్టిజో" అనే పదము తెలుపుచున్నది. పెంతెకోస్తునాడు పరిశుద్ధాత్మయందు బాప్తిస్మము అనగా, ఆయన కుమ్మరించబడినట్లుగా ఉన్నది. మత్తయి 3:11, అపోస్తలుల కార్యముల 2:16:17.

లేఖనము మనకు నీటిని వివిధ రకాలుగా వాడుటకు అవకాశమిచ్చుచున్నది. లేఖనము బోధించునదంతా మనము బోధిస్తాము. అయుతే లేఖనమునకు కలపము. అందులో నుండి తీసివేయము. ఉదాహరణకు చిలకరించే పద్ధతి మంచిదే ఎందుకనగా చిలకరించడమే అతి పరిశుద్ధ దినమున పాపక్షమాపణ నిమిత్తం రక్తము ఏవిధముగా చిలకరించబడిందో గుర్తుచేయును.

"మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానము చేసని శరీరములు గలవారమునైయుండి, విశ్వాస విషయంలో సంపూర్ణ నిశ్చయత కలిగి, యదార్ధమైన హృదయంతో దేవుని సన్నిధానమునకు చేరుదము" హెబ్రీ 10:22

యెహెజ్కేలు ప్రాయిశ్చిత్తము యొక్క కోణంలో ఇలా వ్రాసినాడు. "మీ అపవిత్రత యావత్తు పోవునట్లు నేను మీ మీద శుద్ధజలమును జల్లెదను, మీ విగ్రహములవలన మీకు కలిగిన అపవిత్రత అంతయు తీసివేసెదను - నూతన హృదయమును మీకిచ్చెదను, నూతన స్వభావమును మీకు ఇచ్చెదను" యెహెజ్కేలు 36:25-26

నీటితో బాప్తిస్మము ఇచ్చు మరియొక పద్ధతి ఏమనగా కుమ్మరించుటు. పెంతెకోస్తుదినమున పరిశుద్ధాత్మ అపోస్తలులమీద కుమ్మరింపబడినది. "ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది" రోమా 5:5.

ముంచుటఅనేది మరియొక బాప్తిస్మ పద్ధతి. లూథరు చిన్నప్రశ్నోత్తరిలో దీని యొక్క ఉదాహరణ ఉన్నది.

"నీటిలో ఇచ్చు బాప్తిస్మము ఏమి సూచించుచున్నది? నిరంతరం దేవుని ఎదుట నీతిలో, స్వచ్ఛతలో నూతన పురుషుడు నివసించునట్లుగా మనలోని ప్రాచీన ఆదాము అనుదిన పశ్చాత్తాము వలన ముంచబడుతూ, తన ప్రాచీన దురాశలు పాపములతో సహా మరణించాలి."

 బాప్తిస్మము ఇచ్చు అవసరత కంటే  బాప్తిస్మము ఇచ్చు విధానము యొక్క అవసరత గొప్పదికాదు. “నమ్మి  బాప్తిస్మము పొందినవాడు రక్షించబడును: నమ్మనివానికి శిక్ష విధించబడును” మార్కు 16:16.

## ముగింపు:*(Conclusion)*

దేవుడు సర్వశక్తిమంతమైన తన వాక్యమును మన హృదయములమీద పని చేయుంటద్వారా విశ్వాసమును సృష్టిస్తూ దానిని కాపాడుటయే బాప్తిస్మము. దేవుని వాక్యంలో కొనసాగింపులేకుండా  బాప్తిస్మము పొందుట అనగా పునర్జన్మలో ప్రసాదించబడిన పాపక్షమాపణ పోగొట్టుకోవడమే అవుతుండి. దేవుని వాక్యంలో కొనసాగకుండా  బాప్తిస్మము అంటే ఎడారిలో మొక్కను నాటడమే. నీరు అనగా దేవుని వాక్యము పోయకపోయినట్లయిన మొక్క చనిపోవునుగదా. “నేనిచ్చు నీళ్ళు త్రాగు వాడెప్పుడును దప్పిగొనడు, నేను వానికిచ్చు నీళ్ళు నిత్యజీవమునకై ఊరెడి బుగ్గగా ఉండునని అమెతో చెప్పెను.” యోహాను 4:14.

